

సాలూరాలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బుద్దె రాజేశ్వర్



మోకన్‌పల్లి గ్రామంలో సమావేశంలో మాట్లాడుతున్న నర్సింగ్‌రావు

# షకీల్ గెలుపును ఎవరూ ఆపలేరు

## గడపగడపకూ బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



బోధన్‌లోని 15వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

బోధన్, నవంబర్ 3: స్థానిక ఎమ్మెల్యేగా షకీల్ భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని, దీనిని ఎవరూ ఆపలేరని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బోధన్‌లోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. 15వ వార్డులో పార్టీ వార్డు ఇన్‌చార్జి గుమ్ముల విజయలక్ష్మి అశోక్‌రెడ్డి, బోధన్ చక్రేశ్వర శివమందిరం చైర్మన్ బీర్కూర్ శంకర్ (బుజ్జి) ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి మహ్మద్ షకీల్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాయకులు కోడె శేఖర్, మీరజ్, ఆసిఫ్, అశోక్, బి.కవిత, పోచమ్మల రాజు, ప్రవీణ్, టీవీ రవి, పలువురు మహిళలు పాల్గొన్నారు.

### నవీపేట మండలంలో..

నవీపేట, నవంబర్ 3: బీఆర్ఎస్ అభ్యర్థి మహ్మద్ షకీల్ ఆమేర్‌ను భార్టీ మెజారిటీ గెలిపిస్తామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వొక్కెర్ల నర్సింగ్‌రావు పేర్కొన్నారు. మండంలోని మోకన్‌పల్లి గ్రామంలో పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నర్సింగ్‌రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులకు సూచించారు. సందర్భంగా గ్రామంలో నాయకులు, కార్యకర్తలు గడప గడపకూ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సంగెం శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడ తెడ్డు పోశెట్టి, దొంత ప్రవీణ్‌కుమార్, న్యాలకంటి అబ్బన్న, అల్లం రమేశ్, లోకం నర్సయ్య, స్థానిక ఎంపీటీసీ బేగరి జనార్దన్, మాజీ ఎంపీటీసీ దూడల శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు టేకు లింగం, పార్టీ నాయకలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### గడపగడపకూ బీఆర్ఎస్ ప్రచారం

బోధన్ రూరల్, నవంబర్3: సాలూరా, బోధన్ మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే షకీల్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి షకీల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బెల్లాల్‌లో సర్పంచ్ రామావత్‌రాజు, నాయకులు పాల్గొన్నారు. సాలూరలో బీఆర్ఎస్ నాయకుడు బుద్దె రాజేశ్వర్, సొసైటీ చైర్మన్ అల్లె జనార్దన్, డి.సాయిలు, శివకాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# బోధన్‌కు అదనపు పోలీసు బలగాలు



సాటాపూర్‌లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఏసీపీలు

### ప్రత్యేక నిఘా బృందాల రాక..

శక్కర్‌నగర్, నవంబర్ 3: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బోధన్‌కు అదనపు పోలీసు బలగాలు చేరుకున్నాయి. బోధన్‌కు వచ్చిన సీఆర్‌పీఫ్‌కు చెందిన పోలీసు బలగాలతోపాటు, స్థానిక పోలీసులు పట్టణంలోని పలు ప్రధాన వీధుల్లో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. పోలీసు అధికారులతో కలిసి ర్యాలీ కొనసాగించారు. కార్యక్రమంలో బోధన్ పట్టణ, రూరల్ సీఐలు బీడీ ప్రేమ్‌కుమార్, జి.శ్రీనివాస రాజు, ప్రత్యేక పోలీసు బలగాల అసిస్టెంట్ కమాండెంట్ జితేందర్ నందవార్, ఇన్‌స్పెక్టర్లు రాబిన్ బాబు, జె.శంకర్ తదితర పోలీసులు ఉన్నారు.

**ఎడపల్లిలో పోలీసుల కవాతు**

ఎడపల్లి, నవంబర్ 3: ఎడపల్లిలో కేంద్ర బలగాలతో కలిసి ప్రధాన వీధుల గుండా నిజామాబాద్ ఏసీపీ రవీందర్‌రెడ్డి కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో బోధన్ రూరల్ సీఐ శ్రీనివాసరాజు, ఎస్సై విక్రం పాల్గొన్నారు.

**స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలి**

రెంజల్, నవంబర్ 3: మద్యం, డబ్బులకు లొంగకుండా స్వేచ్ఛగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలని నిజామాబాద్ సైబర్ క్రైం ఏసీపీ వేణుగోపాల్‌రెడ్డి, బోధన్ ఇన్‌చార్జి ఏసీపీ రవీందర్‌రెడ్డి కోరారు. మండలంలోని సున్నితమైన గ్రామాలైన సాటాపూర్, నీలా తదితర గ్రామాల్లో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌ఫోర్స్ బలగాలతో ప్రధాన వీధుల గుండా కవాతు నిర్వహించారు. బోధన్ రూరల్ సీఐ శ్రీనివాస్‌రాజు, రెంజల్, ఎడపల్లి ఎస్సైలు పి.ఉదయ్‌కుమార్, విక్రం పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలి



అధికారి ధర్మానాయక్‌ను సన్మానిస్తున్న నాయకులు

శక్కర్‌నగర్, నవంబర్ 3: ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని, శక్తివంతమైందని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి బి.ధర్మానాయక్ అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటర్ల అవగాహన సదస్సులో పలువురు అధికారులు ఓటు హక్కుపై, చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్వీప్ నోడల్ అధికారి సురేశ్, మున్సిపల్ కమిషనర్ ఎండీ ఖమర్ అహ్మద్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఓటు హక్కుపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కళాబృందం తమ ప్రదర్శనల ద్వారా ఓటింగ్‌పై అవగాహన కల్పించింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సురేశ్, జిల్లా మహిళా సంక్షేమ అధికారి రసూల్‌బీ, డీఆర్‌డీఏ ఏపీడీ సంజీవ్, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.రంగారత్నం, కో-ఆర్డినేటర్ వీరప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

బోధన్ రూరల్, నవంబర్ 3: రైతులు సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని బోధన్ వ్యవసాయ అధికారి సంతోష్‌నాయక్ అన్నారు. శుక్రవారం బోధన్ మండలంలోని పెగడపల్లిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రాజారెడ్డి, సర్పంచ్ గుండారం శంకర్, పోతారెడ్డి, భూమారెడ్డి, ఏఈవో సరోజా తదితరులున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

రెంజల్, నవంబర్ 3: మండలంలోని సాటాపూర్ గ్రామంలో శుక్రవారం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినట్లు సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ వికార్‌పాషా తెలిపారు. ఇటీవల ఇదే గ్రామానికి చెందిన సత్తెమ్మ -సాయిలు నివాసం గుడిసె షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైందని, దీంతో బాధిత కుటుంబానికి రూ.4వేల నగదు అందించినట్లు సర్పంచ్ తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పిట్ల భూమేశ్, రెంజల్ సొసైటీ డైరక్టర్ సాయిలు, నాయకులు ప్రేమ్‌కుమార్, మధు, సాయిలు, గోపి తదితరులు ఉన్నారు.

## 78 మంది వృద్ధులకు వైద్య పరీక్షలు

రెంజల్, నవంబర్ 3: మండలంలోని బోర్గాం గ్రామంలో శుక్రవారం వృద్ధుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ కోశాధికారి రవీందర్, బోధన్ డివిజన్ వైస్ చైర్మన్ అశ్వాక్ అహ్మద్ ప్రారంభించారు. సంచార వాహనం ద్వారా 78 మందికి రక్త, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. మందులను అందజేశారు. కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పీ. ఇమ్రాన్, లక్ష్మీనారాయణ, రెడ్ క్రాస్ పీఆర్‌వో రామకృష్ణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుమన్, ఎస్ఎంసీ చైర్మన్ పుట్టి నాగన్న, ఆరోగ్యకార్యకర్త మంజుల, సిద్ద పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నోటిఫికేషన్ ప్రదర్శన



నిబంధనల ప్రతిని అతికిస్తున్న అధికారులు

శక్కర్‌నగర్, నవంబర్ 3: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇందుకు సంబంధించిన నిబంధనల ప్రతిని బోధన్ ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం అధికారులు నోటీస్‌బోర్డులో డిస్‌ప్లే చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 3వ తేదీ నుంచి స్వీకరించే నామినేషన్లు, తదితర నిబంధనల ప్రతులను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, బోధన్ ఆర్డీవో బి.రాజా గౌడ్, తహసీల్దార్ కె. గంగాధర్, ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి విఠల్‌ల సమక్షంలో నోటీసు బోర్డులో అతికించారు.

## బోధన్‌లో ఒకరి నామినేషన్

బోధన్, నవంబర్ 3: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభంకాగా బోధన్‌లో ఒకరు నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.రాజా గౌడ్‌కు అందజేశారు. బోధన్ పట్టణానికి చెందిన మహ్మద్ షర్జీల్ పర్వేజ్ అనే వ్యక్తి ఆల్ ఇండియా మజ్లిస్ ఏ ఇంక్విలాబ్ మిలాత్ (ఏఐఎంఐఎం) తరపున పోటీ చేసేందుకు నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు.

## హెచ్ఎం మృతి

రెంజల్, నవంబర్3: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల(పాత)లో హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న రాచర్ల నాగభూషణం (52) చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. ఈనెల 1న పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఆయనకు అకస్మాత్తుగా బీపీ పెరిగి స్పృహ కోల్పోయాడు. అక్కడే ఉన్న ఉపాధ్యాయుడు విజేందర్ సమాచారం మేరకు హెచ్ఎం భార్య అనిత వచ్చి వైద్యం కోసం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానాకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందిగా వారి స్వగ్రామం దూపల్లిలో శుక్రవారం అంతక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నట్లు పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు తాళ్ల సామ లింగంగౌడ్, సీహెచ్.సాయిరెడ్డి తెలిపారు.



బోధన్ పట్టణంలోని చావిడీ వద్ద శారదా మహిళా మండలి ఆధ్వర్యంలో శ్రీ శారదాదేవీ ఉత్సవాలను ఐదు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. గత నెల 30న అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి నిత్యపూజలతో పాటు వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఐదో రోజు శుక్రవారం అమ్మవారి విగ్రహంతో శోభాయత్ర నిర్వహించి పాండు చెరువులో నిమజ్జనం చేశారు.
-శక్కర్‌నగర్, నవంబర్ 3

## సమాధుల తోటలో 'సోల్స్‌డే'

శక్కర్‌నగర్, నవంబర్ 3: ఏటా నవంబర్ 2న నిర్వహించే సోల్స్ డే కార్యక్రమాన్ని బోధన్ పట్టణ శివారులోని క్రిస్టియన్ల సమాధుల తోటలో గురువారం రాత్రి నిర్వహించారు. తమ కుటుంబీకులు ఆత్మలకు శాంతిని ప్రసాదించాలని, దేవునిలో నిద్రిస్తున్న ప్రతి ఒక్కరినీ గుర్తు చేసుకుంటూ వారి కుటుంబీకులు ప్రార్థనలు చేశారు. సీఎస్ఐ చర్చి ఫాదర్ రెవరెండ్ ముల్కల ప్రభాకర్ బోధన్‌లోని క్రిస్టియన్ల సమాధుల తోటలో ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో రెవరెండ్ అనీల్, ప్రతినిధులు దమ్మల్ల జ్యోతిరాజ్, ఎడ్వర్డ్, ఆర్‌పీ దాస్, బర్నాబాస్, సుదీప్, చిట్టిబాబు, సన్నితోపాటు పలువురు ఉన్నారు.